విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 13, ఫిబ్రవరి 2024

ప్రతి నిరుపేదకు తప్పక ఇంటి స్థలం ఇవ్వాలి..

తాడిపత్రి తహసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద సోమవారం సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ సిపిఐ జిల్లా సమితి సభ్యులు వెంకట్ రాముడు యాదవ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని నిరసన తెలిపి తాసిల్దార్ ఆంజనేయులుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రాంతంలో ఎంతో మంది నిరు పేదలు ఇల్లులేక బాడుగ ఇళ్లలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. పలుమార్లు వినతిపత్రం ఇచ్చినా అధికారులు పట్టించుకోకపోగా సిపిఐ ఆధ్వర్యంలో ఆలూరు రేవిన్యూ పొలంలో 618 సర్వే నంబర్ లో గుడిసెలు వేసామని చెప్పారు. అయితే అధికార పార్టీ నాయకులు దౌర్జన్యంగా గుడిసెలు తీసివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు పేదలను దృష్టిలో ఉంచుకొని ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి శ్రీరాములు రజక వృత్తిదారుల సమైక్య సంఘం పట్టణ కార్యదర్శి సాలవేముల సూరి ఏఐటీయూసీ నాయకులు రమణ, ఉమాగౌడ్ పాల్గొన్నారు.

'సైబర్- సురక్షిత వాతావరణంపై కార్యశాల'...

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: కేంద్రీయ విశవిద్యాలయంలోని కృత్రిమ మేధ, డాటా సీన్స్ విభాగం సైబర్-సేఫ్ క్యాంపస్ పేరిట ఒక కార్యశాలను నిర్వహించింది. ఈ కార్యశాల విశ్వ విద్యాలయ ఉపకులపతి, ప్రొఫెసర్. ఎస్.ఎ కోరి నేతృత్వంలో ప్రొఫెసర్ జి.రామ్ రెడ్డి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి, విద్యా సంస్థలు ఎదుర్కొంటున్న సైబర్ సవాళ్లపై విలువైన అంశాలను చర్చించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్ విభాగం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ సి.కృష్ణ ప్రియ సభకు స్వాగతం పలికి కార్యాశాల గురించి వివరించారు. డాక్టర్ జి.అనంత్ ప్రభు (కంప్యూటర్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్, సైబర్ సెక్యూరిటీ సైబర్ లా ట్రైనర్, మంగళూరు) మాట్లాడుతూ ఆర్ఎఫ్ఐడి సాంకేతికత, దాని అప్లికేషన్‌ల ప్రాముఖ్యతను వివరించారు. ఆర్ఎఫ్ఐడి వినియోగానికి సంబంధించిన సంభావ్య భద్రతా సమస్యల గురించి అవగాహన కల్పించారు. సున్నితమైన సమాచారం భద్రతన ఎలా సమర్థవంతంగా అమలు చేయవచ్చు అన్నారు.. శ్రీ అనంత్ ప్రభు వివిధ ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లలో సామాజిక శోధనలో ఉండే చిక్కులను, గోప్యత వివరించారు.

పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలన్నీ కల్పించాలి

కలెక్టర్ ఎం. గౌతమి

విశాలాంధ్ర-రాయదుర్గం రూరల్: సార్వత్రిక ఎన్నికలు -2024 నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యాలు త్వరితగతిన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రాయదుర్గం మండలంలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. పట్టణంలోని మార్కెట్ యార్డులో స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రం కోసం గోడౌన్‌ను, ఉర్దూ స్కూల్‌ను పరిశీలించారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన 190, 191, 192 పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. అంతకుముందు వేపరాళ్ల గ్రామం వద్ద ఇసుక రీచ్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు -2024 సన్నద్ధతలో భాగంగా రాయదుర్గం నియోజకవర్గానికి సంబంధించి మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించామన్నారు. ఒకే స్థానంలో 4, 5 మల్టిపుల్ పోలింగ్ కేంద్రాలు ఉంటే ఆయా పోలింగ్ కేంద్రాల్లో అన్ని రకాల ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని, పోలింగ్ రోజు ఓటు వేయ దానికి వచ్చే ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, వికలాంగుల కోసం ర్యాంప్, అన్ని కేంద్రాల్లో వెలుతురు కోసం లైటింగ్, ఫ్యాన్లు, ఫర్నిచర్, తాగునీరు, మరుగుదొడ్లు, అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలింగ్ సమయం అయిపోయిన తర్వాత కూడా క్యూ లైన్లు ఉండే అవకాశం ఉందని, దీంతో చీకటి పడినా లైటింగ్ ఉందా లేదా అనేది ముందుగానే చూసుకోవాలని అధికారులను ఆదేశించామన్నారు. ఎ తుది ఓటర్ల జాబితా ప్రచురణ చేశామని, అనంతరం కంటినేషన్ అప్డేషన్ కింద వస్తున్న దరఖాస్తులను, క్లైమ్లను పరిశీలించి పరిష్కరిస్తున్నామన్నారు. జిల్లాలో 8 నియోజకవర్గాలకు రిసెప్షన్ కేంద్రం అనంతపురం లోని జేఎన్టీయూలో ఏర్పాటు చేశామని చెప్పారు. జిల్లాలో 2,213 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, కొత్తగా 23 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఇప్పుడు కంటిన్యూషన్ అప్డేషన్ కింద ఏదైనా పోలింగ్ స్టేషన్లో 1,500 మంది ఓటర్లు దాటితే అదనంగా పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించడం జరుగుతుందన్నారు. మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసే డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద ఈవీఎం రాండమైజేషన్, పార్కింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో ఇసుక రీచ్‌లు పనిచేయడం లేదని, 8 కొత్త రీచ్‌లు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు పంపామన్నారు. ప్రభుత్వం, మండలానికి 60 లక్షల అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఇసుకకు అదనంగా డబ్బులు వసూలు చేయకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాణిసుస్మిత, డీఎస్పీ శ్రీనివాసులు, తహసీల్దార్ చిట్టిబాబు, వివిధ శాఖల అధికారులు, బీఎల్ఓ ఎఫ్ సిలు, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణను కలిసిన ఎస్టియూ నూతన కమిటీ

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం 77వ జిల్లా కౌన్సిల్ సమావేశంలో నూతన కమిటీ ఎన్నికలు అట్ట హాసంగా జరిగాయి జిల్లా కేం ద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడుగా ఎన్.రమణారెడ్డి,ప్రధాన కార్యదర్శిగా ఎస్.రామాంజనే యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆక్రమంలోనే ఆర్థిక కార్య దర్శిగా జి.ప్రసాద్ రాష్ట్ర కౌన్సిలర్స్‌గా ఫని భూషణ్, సూర్యుడు, చంద్రశేఖర్, సురేష్, కృష్ణమూర్తి, కృష్ణమోహన్ ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణను కలసి ఎస్టీయు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మీడియాతో మాట్లాడుతూ విద్యార్థుల పట్ల గుదిబండగా మారిన 117 జీవోను సిపిఎస్‌ని రద్దు చేయాలని, పీఆర్సీ వెంటనే ప్రకటించాలని, పురపాలక ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బీటెక్ పరీక్ష ఫలితాలు విడుదల..

విశాలాంధ్ర-జెఎన్‌టీయూ : జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం పరిధిలో డిసెంబర్లో నిర్వహించిన బీ.టెక్ రెండవ సంవత్సరం ఒకటవ సెమిస్టర్ (ఆర్15) , (ఆర్19) సప్లిమెంటరీ, బీ.టెక్ రెండవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్15), (ఆర్19) సప్లిమెంటరీ, బీ.టెక్ రెండవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్20) సప్లిమెంటరీ, బీ.టెక్ రెండవ సంవత్సరం ఒకటవ సెమిస్టర్ (ఆర్15) (చివరి అవకాశం) బీ.టెక్ రెండవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్15) సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలను డైరెక్టర్ అఫ్ ఎవాల్యుయేషన్ ఆచార్య ఇ. కేశవరెడ్డి, కంట్రోలర్ అఫ్ ఎక్సామినేషన్ ఆచార్య బి.చంద్ర మోహన్ రెడ్డి విడుదల చేశారు. పరీక్ష ఫలితాలను జెఎన్టియు వెబ్సైట్ ద్వారా తెలుసుకోవచ్చని విద్యార్థులకు సూచించారు.

సంక్షేమానికి ఓటుతో మరోసారి బాటలు వేయండి..

పి.నాగిరెడ్డిపల్లి నుంచి 'విశ్వ' ఎన్నికల ప్రచారం ప్రారంభం

ప్రచారం చేస్తున్న విశ్వేశ్వరెడ్డి..

విశాలాంధ్ర-కూడేరు: రాష్ట్రంలో సంక్షేమానికి ఓటుతో మరోసారి బాటలు వేయాలని వైసీపీ ఉరవకొండ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వే శ్వరరెడ్డి అన్నారు. సోమవారం కూడేరు మండలం పి.నాగిరెడ్డి పల్లి గ్రామం నుంచి ఎన్నికల ప్రచారాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా కూడేరు జోడు లింగాల సంగమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామం లోని కుంటేమ్మ ఆలయంలో పూజలు చేశారు. అనంతరం విశ్వేశ్వరరెడ్డి, అనంతపురం ఎంపీ అభ్యర్థి శంకర్ నారాయణ, జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, జెడ్పీ చైర్ పర్సన్ గిరిజమ్మ ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీని బలపరచాలని కోరారు. విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగా లంటే జగన్ మరోసారి సీఎం కావాల్సిన అవసరం ఉందని తెలిపారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే అందరికీ అందుబాటులో ఉంటూ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు వీరన్న, ఎంపీపీ నారాయణరెడ్డి, జెడ్పిటిసి అశ్విని, పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామచంద్రారెడ్డి, వైస్ ఎంపిపిలు సుబ్బమ్మ, దేవా, సర్పంచ్, ఎంపిటిసి ఇప్పేరు రమేష్, జేసిఎస్ కన్వీనర్ దేవేంద్ర, నాయకులు తుప్పటి హరీష్, సిద్దారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అర్జీలకు త్వరితగతిన పరిష్కారం చూపాలి

జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్..

స్పందనలో సమస్యలు వింటున్న జేసీ కేతన్ గార్గ్

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన జగనన్న కు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ అర్జీలను స్వీకరించారు. ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్, నీలమయ్య, సమగ్ర శిక్ష ఏపిసి వరప్రసాద్, టూరిజం రీజనల్ డైరెక్టర్ వెంకటరమణమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు. ప్రజల నుంచి 289 అర్జీలను జాయింట్ కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీలకు త్వరితగతిన పరిష్కారం చూపించాలని అధికారులను ఆదేశిం చారు. అర్జీలను సకాలంలో నాణ్యతగా పరిష్కరించా లని, అర్జీల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వరాదన్నారు. గడువులోపు అర్జీలను నిత్యం మానిటర్ చేస్తూ పరిష్కరి చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా శాఖల జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. కలెక్టరేట్ సూపరింటెండెంట్‌లు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు కల్పించరా ?

విశాలాంధ్ర-పామిడి: మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో వామపక్ష పార్టీ నాయకులు ఎంపీడీవోకు వినతిపత్రం అందించారు. వామపక్ష నాయకులు మాట్లాడుతూ 2012లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం పలు రాజకీయ నాయకులు పామిడి గ్రామపంచాయతీని నగర పంచాయతీగా మార్చారని,. పామిడి నగర పంచాయతీ 2021 నవంబర్ లో గ్రామపంచాయతీగా చేశారన్నారు. రెండేళ్లు గడచినా ఉపాధి హామీ పథకం అమలు చేయలేదన్నారు. రాజకీయ నాయకులు గ్రామపంచాయతీ నగర పంచాయతీగా మార్చడం ఏమిటని ప్రశ్నించారు. సీపీఐ కార్యవర్గ సభ్యుడు రహీం, మండల నాయకుడు నాగరాజు, సిపిఎం నాయకులు అనిమిరెడ్డి, మండల కార్యదర్శి మల్లేష్, సిపిఐ ఎంఎల్ నాయకులు గజ్జలదస్తగిరి, పాల్గొన్నారు.

సాగునీటి కోసం పోరాడాలి..

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: రైతులంతా సంఘటి తమై ప్రతి ఎకరాకు సాగు నీరు అందేలా పోరాడాలని రాయదుర్గం రైతు రక్షణ వేదిక వ్యవస్థాపకులు గౌని ప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం డి.హిరేహాల్ మండలంలో కల్యం గ్రామంలో సర్పంచ్ పుష్పవతి, ఎంపీటీసీ అనితల సహకారంతో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైతులు మాట్లాడుతూ కల్యం గ్రామ చెరువు నిండాలంటే ముందుగా పైనున్న మల్లాపురం చెరువు నిండాలని, అనంతరం అక్కడి నుండి నీరు వంకలు, పిల్ల కాలువల ద్వారా కల్యం చెరువుకు నీరు చేరుతాయని తెలిపారు. కల్యం చెరువులో నీరు నిండితే గ్రామంలోని పాత బోర్లు కూడా రీఛార్జ్ అయ్యి పంటలు బాగా పండించుకోవచ్చు అని తెలిపారు. అయితే కొన్నేళ్లుగా చెరువు లోకి నీరు రాకపోవడం వల్ల వర్షాధార పంటలపై ఆధారపడి జీవిస్తున్నామని తెలిపారు. వర్షాలు కూడా సక్రమంగా రాకపోవడంతో పంటలు వేసేందుకు పెట్టిన పెట్టుబడులు, విత్తనాలు, ఎరువులు, రసాయనిక మందుల కోసం ఇతరులతో తెచ్చిన అప్పులు ఏ విధంగా తీర్చాలో తెలియడం లేదన్నారు. గతంలో ప్రజాప్రతినిధులు బిటిపి నుండి పైప్ లైన్ల ద్వారా కల్యం చెరువుకు నీటిని అందిస్తామని చెప్పినప్పటికీ ఇంత వరకు కార్యరూపం దాల్చలేదన్నారు. దీంతో అప్పులు తీర్చేందుకు చాలా మంది ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లారని రైతులు వాపోయారు. అనంతరం రాయదుర్గం రైతు రక్షణ వేదిక వ్యవస్థాపకులు గౌని ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో వలసలు ఆగా లన్న, రైతులు సమృద్ధిగా పంటలు పండించుకోవాలన్నా గ్రామానికి సాగునీరు వచ్చేలా చేసుకోవడమే మార్గమని తెలిపారు. అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రతి ఎకరాకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు తాను రాయదుర్గం రైతు రక్షణ వేదికను ఏర్పాటు చేసినట్లు తెలియజేయడంతో కల్యం గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేశారు.

సామాన్యులకు బాసటగా సహాయనిధి

- కాలవ శ్రీనివాసులు

విశాలాంధ్ర-రాయదుర్గం రూరల్: అనారోగ్య బాధితులను ఆర్థికంగా ఆదుకోవడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరంగా మారి వంద లాదిమందికి ఉపయోగపడ్డామని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. తన 50 వారాల సెల్ఫీ చాలెంజిలో భాగంగా టీడీపీ హయాంలో సీఎం. సహాయనిధి ద్వారా ఉపశమనం పొందిన లబ్ధిదారులతో ఆయన 44వ సెల్ఫీ వీడియోను సోమవారం విడుదల చేశారు. నిరుపేద, మధ్య తరగతి కుటుంబాల వారు ఆర్థిక స్తోమతకు మించి ఆపరేషన్లు, మెరుగైన చికిత్సలు పొందడానికి లక్షలాది రూపాయలు ఖర్చు చేసుకున్న సందర్భాల్లో వారిని ఆర్థికంగా ఆదుకున్నామన్నారు. గుండె, ఊపిరి తిత్తులు, క్యాన్సర్ వంటి వ్యాధులతో బాధపడుతున్న వారికి ఆధునిక చికిత్స కోసం పెద్దమొత్తాలను ప్రభుత్వం నుండి నేరుగా ఆయా ఆసుపత్రులకు మంజూరు చేయించామన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలోని బాధితులకు తన హయాంలో సీ.ఎం.రిలీఫ్ ఫండ్ ద్వారా రూ 6.24 కోట్ల ఆర్థిక సహాయం అందించామన్నారు. గుండె జబ్బులతో బాధ పడుతున్న చిన్నారులకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఆపరేషన్లు చేయించామన్నారు. వైద్య రంగంలో అనేక విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నా, ముఖ్యమంత్రి రాయదుర్గం నియోజవర్గంలో ఎంత మందికి సీ.ఎం. రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకున్నాడో చెప్పాలన్నారు. తెలుగుదేశం పాలనలో మాత్రమే పేద, మధ్య తరగతి కుటుం బాలకు న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రానికి మళ్లీ చంద్రబాబు పాలన చాలా అవసరమన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో మెరుగైన చికిత్స అందించిన ఏకైక వ్యక్తి చంద్రబాబే అన్నారు.

అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నా..

- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

విశాలాంధ్ర-ఆత్మకూరు: తనకు ఎమ్మెల్యేగా ఇచ్చిన అవకాశాన్ని స్థానికుని గా సద్వినియోగం చేసుకునేలా బాధ్యతగా పనిచేశానని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఆత్మకూరు మండలం ఒడ్డుపల్లి గ్రామంలో సోమవారం వైసీపీ జెండాను ఆవిష్కరించారు. ఆనంతరం శ్రీకృష్ణదేవాలయ నిర్మాణ భూమి పూజ చేశారు. తర్వాత ఎస్సీ కాలనీలో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణా నికి భూమి పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ గతంలో ఎవరెవరో ఈ ప్రాంతానికి ఎమ్మెల్యేగా పని చేసినా . ఆత్మకూరు మండలంలో ఏళ్ల తరబడిగా ఉన్న తాగునీటి సమస్య తీరలేదన్నారు. తాను ఎమ్మెల్యే అయిన తర్వాత సీఎం జగన్‌తో మాట్లాడి మండలంలోని అన్ని గ్రామాలకు ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణానికి రూ.117 కోట్లు మంజూరు చేయించామన్నారు. పీఏబిఆర్ నుంచి ఆత్మకూరు మండలం, అనంతపురం రూరల్ మండలం పాపంపేట వరకు నేరుగా పైప్ లైన్ నిర్మించి తాగనీరు ఇచ్చేలా చర్యలు చేపట్టామని పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. ఎన్నికల్లోపు ఈ ప్రాంతాలకు తుంగభద్ర జలాలు అందజేస్తామన్నారు. ఈనెల 18న రాప్తాడులో జరగనున్న సిద్ధం సభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎంపీపీ హేమలత, జిల్లా అధికార ప్రతినిధి చంద్రశేఖర్ రెడ్డి, కన్వీనర్ లక్ష్మీనరసింహులు, యూత్ కన్వీనర్ గూలి కొండారెడ్డి, వైస్ ఎంపీపీ విజయ్, సర్పంచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, ఎంపీటీసీ ఓబిలేసు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య దేశంలో ప్రజల ఓట్లే కీలకం

- ప్రజలు పేపర్ బ్యాలెట్ వైపే మొగ్గు చూపుతున్నారు

- సీపీఐ నాయకులు వీరభద్ర స్వామి

విశాలాంధ్ర-పామిడి: గుంతకల్ పట్టణంలోని ఏపీ గవర్నమెంట్ పెన్షనర్స్ ఆఫీస్ లో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధుల ఎంపికలో పేపర్ బ్యాలెట్‌ల ఈవీఎంల ఓటర్ ఎటువైపు అనే అంశంపై చర్చ కార్యక్రమం జరిగింది, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్ సభ అధ్యక్షత వహించగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దౌల్తాపురం ప్రభాకర్. 32 వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ వై సుధాకర్ జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు వి.గంగరాజు సిపిఎం పార్టీ బి.శ్రీనివాసులు నుండి దాసరి శ్రీనివాసులు. జై భీమ్ పార్టీ నుండి గంగాధర్.ఆమ్ ఆద్మీ పార్టీ నుండి అడ్వకేట్ కోరి చంద్రశేఖర్,మహమ్మద్, తెలుగుదేశం పార్టీ నుండి నారా లోకేష్ ఫౌండేషన్ అధ్యక్షులు అశోక్,బిజెపి పార్టీ నుండి శ్రీదేవి, జనసేన పార్టీ నుండి పురుషోత్తం, పెన్షనర్స్ అసోసియేషన్ నుండి రిటైర్డ్ తాసిల్దార్ చలపతి మునెప్ప తదితరులు పాల్గొన్నారు. సిపిఐ నాయకుడు వీరభద్ర స్వామి మాట్లాడుతూ దేశంలో సైన్స్ అండ్ టెక్నాలజీ పెరిగిన కారణంగా బ్యాలెట్ పేపర్ స్థానంలో ఈవీఎంలు కనుక్కొని వాటి సహాయంతో ఎన్నికల నిర్వహిస్తున్నారని, అదే టెక్నాలజీ సహాయంతో ఈవీఎంలు ట్యాంపరింగ్ చేయడానికి ఉపయోగిస్తున్నారన్న కారణంగా ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలు సైతం పేపర్ బ్యాలెట్లతోనే ఎన్నికలు నిర్వహిస్తూ ప్రజాప్రతినిధులను పాలకులను ఎన్నుకుంటున్నారని ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర ఐదు లక్షల జనాభా ఈవీఎంలు వద్దు బ్యాలెట్ పేపర్లే ఉంచాలని ధర్నా జరుగుతున్నదని గుర్తు చేశారు. గతంలో గుజరాత్ ఎన్నికల్లో ఈవీఎంల ద్వారా జరిగాయి అందులో పోలైన ఓట్ల కంటే కౌంటింగ్ ఓట్లు లక్షల్లో తేడా వచ్చిందన్నారు. ఈవీఎంలు ద్వారా ఓటు వేస్తే ఆ ఈవెన్‌లో ఎవరికి ఓటు పడిందో ఏమో తెలియక ఓటర్ సందిగ్ధంలో పడతాడుందుకే మన దేశంలో కూడా మెజార్టీ ప్రజలు పేపర్ బ్యాలెట్ పై మొగ్గుచూపుతున్నారు అన్నారు.

ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-యాడికి: మండలంలోని ఆదర్శ పాఠశాల వద్ద నిరుపేదలకు జగనన్న నవరత్నాల లో భాగంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, బాల రమేష్‌బాబు, మాజీ జెడ్పీటీసీ వెంకటరామిరెడ్డి, తలారి అరుణ నాగేష్ చేతుల మీదుగా 118 మందికి ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. పిన్నేపల్లి గ్రామనికి చెందిన టీడీపీ కార్యకర్తలు సీఎం జగన్ మోహన్‌రెడ్డి చేస్తున్న నవరత్నాల అమలు పట్ల హర్షం వ్యక్తం చేశారు. జగన్ మోహన్ రెడ్డితోనే మా పయనం అని భావించిన పిన్నేపల్లి గ్రామ ప్రజలకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో యాడికి ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్, రాయలచెరువు సర్పంచ్ తలారి అరుణ పాల్గొన్నారు.

ఓటర్ లిస్ట్ సక్రమంగా సరిచూసుకోండి

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: వైకాపా నాయకులు ఓటర్ జాబితాను సక్రమంగా చూసుకోవాలని వైకాపా యువ నాయకుడు, ఏపిఐఐసి చైర్మెన్ మెట్టు గోవిందరెడ్డి కుమారుడు మెట్టు విశ్వనాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ఇబ్రహీం సాహెబ్ ఇంటిదగ్గర మండల నాయకులతో ఓటర్ జాబితాపైజూఉ చర్చించారు. ఏమైనా తప్పులు వుంటే ఇప్పుడే గ్రామాల్లో సరిచూసుకోవాలని, ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ బోజరాజ్ నాయక్, వైసీపీ మండల కన్వీనర్ వన్నూర్ స్వామి, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డి, సింగాడి జగదీశ్, రాంతుల్లా, సర్పంచులు శ్రీనివాసరెడ్డి, మల్లికార్జున, పద్మనాభరెడ్డి, మురళి, మోహనరెడ్డి, సర్మస్వలి, వన్నూర్స్వామి పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళలను నిలువునా మోసం చేసిన చంద్రబాబు

- అన్ని వర్గాలకు న్యాయం చేసిన సీఎం

- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

విశాలాంధ్ర-రాప్తాడు: మాజీ సీఎం చంద్రబాబు నాయుడు 2014 ఎన్నికల్లో భాగంగా డ్వాక్రా మహిళల రుణాలను మాఫీ చేస్తామని హామీ ఇచ్చి నిలువునా మోసం చేశాడని, నాలుగేళ్లుగా సీఎం జగన్ అన్ని వర్గాలకు న్యాయం చేస్తూనే డ్వాక్రా మహిళలకు వైయస్సార్ ఆసరా పథకం కింద నిధులు మంజూరు చేశారని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి అన్నారు. వైయస్సార్ ఆసరా వారోత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం ప్రసన్నాయపల్లి పంచాయతీ చిన్మయ నగర్ లో డ్వాక్రా సభ్యులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ మంత్రి పరిటాల సునీత స్వయంగా మంత్రి హోదాలో అసెంబ్లీలో డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తామనే ఆలోచన ఏదీ లేదని చెప్పడం చూస్తే మహిళలపై ఆమెకు మహిళలపై ఎలాంటి ప్రేమ ఉందో తెలుస్తోందన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు జనసేన, బిజెపితో పొత్తు పెట్టుకున్నా సీఎం జగన్‌ను ఓడించే సత్తా లేదన్నారు. ప్రసన్నాయపల్లి పంచాయతీ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేశామన్నారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి అబద్ధపు హామీలను ఇచ్చి ప్రజలను మభ్య పెట్టేలా ఓట్లు వస్తున్నారని, ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మొద్దన్నారు. ఫ్యాక్షన్ మరకలు ప్రసన్నాయపల్లి పంచాయతీకి అంటకుండా చూశామని, అదే ఉద్దేశంతోనే కురుబ కులానికి చెందిన ఓ వాలంటీరును సర్పంచి బరిలో నిలిపామని చెప్పారు. అయితే దురదృష్టవశాత్తూ మా ఆలోచ నను అర్థం చేసుకోలేకపోయారు. మరో సారి జగన్ సీఎం అయితేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని లేనిపక్షంలో వాటిని ఆపేస్తారన్నారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ నరసింహారెడ్డి, జడ్పిటిసి హేమావతి, ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మి, వైస్ ఎంపీపీలు, కన్వీనర్ జూటూరు శేఖర్, ఎన్నికల ఇంచార్జి చిట్రెడ్డి సత్తిరెడ్డి, ఏపీఎంలు నల్లప్ప, నీలారెడ్డి, సిబ్బంది శ్రీరాములు, నాయకులు మరూరు ఆది, వెన్నపూస లోకేశ్వర్ రెడ్డి, ఉషారాణి, భాను, మరూరు చెన్నారెడ్డి, పక్కీరప్ప, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నా..

విశాలాంధ్ర-ఆత్మకూరు: తనకు ఎమ్మెల్యేగా ఇచ్చిన అవకాశాన్ని స్థానికునిగా సద్వినియోగం చేసుకునేలా బాధ్యతగా పనిచేశానని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఆత్మకూరు మండలం ఒడ్డుపల్లి గ్రామంలో సోమవారం వైసీపీ జెండాను ఆవిష్కరించారు. ఆనంతరం శ్రీకృష్ణదేవాలయ నిర్మాణ భూమి పూజ చేశారు. తర్వాత ఎస్సీ కాలనీలో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణా నికి భూమి పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ గతంలో ఎవరెవరో ఈ ప్రాంతానికి ఎమ్మెల్యేగా పని చేసినా . ఆత్మకూరు మండలంలో ఏళ్ల తరబడిగా ఉన్న తాగునీటి సమస్య తీరలేదన్నారు. తాను ఎమ్మెల్యే అయిన తర్వాత సీఎం జగన్‌తో మాట్లాడి మండలంలోని అన్ని గ్రామాలకు ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణానికి రూ.117 కోట్లు మంజూరు చేయించామన్నారు.

గురుకుల పాఠశాలలో

తాగునీటి ఎద్దడి పరిష్కరించండి

విశాలాంధ్ర-ఉరవకొండ : స్థానిక బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో నెలకొన్న తాగునీటి సమస్యను తక్షణమే పరిష్క రించాలని టిఎస్ఎస్ఎఫ్ ఉరవకొండ నియోజకవర్గ అధ్యక్షుడు ప్యారం భరత్ కుమార్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి బిఎం. సుధాకర్ సోమవారం ఉరవకొండ తహసీల్దార్‌కు వినతిపత్రం అం దజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ పాఠశాలలో 600 మంది పైబడి విద్యార్థులు ఉన్నప్పటికీ తాగడానికి, స్నానం చేయడానికి, బట్టలు ఉతుక్కోవడానికి, భోజనం చేసిన తర్వాత ప్లేట్స్ కడుక్కోవడానికి నీరు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నారని పేర్కొన్నారు. ఒక్కో విద్యార్థి మూడు రోజులకు ఒకసారి స్నానం చేస్తున్నారన్నారు. ఆర్వో వాటర్ ప్లాంటు పని చేయక రెండు నెలలు అవుతోందని, ఫలితంగా భోజనం తయారీకి బోరు నీరు వాడకం వల్ల అన్నం రంగు మారడంతో పాటు రుచిగా ఉండడం లేదన్నారు. విధ్యార్థులు ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేదన్నారు. కొన్ని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం 60 నుంచి 70 మంది విద్యార్థులను ఒకే బస్సులో పాఠశాలలకు తరలిస్తున్నారని మండల విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేశామన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 13, ఫిబ్రవరి 2024

విద్యార్థుల సాధికారత జగనన్నతోనే సాధ్యం

విశాలాంధ్ర-ధర్మవరం: విద్యార్థుల సాధికారత జగనన్నతోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. సోమవారం వైయస్సార్ విద్యార్థి విభాగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న పాలనలో విద్యా విప్లవం వచ్చిందని కార్పొరేటుకు దీటుగా ప్రభుత్వ విద్యా సంస్థలు అభివృద్ధి చెందాయని చెప్పారు. అమ్మ ఒడి, జగనన్న విద్య, వసతి దీవెనలతో ఉచితంగా ఉన్నత చదువులు లభించడం విద్యార్థులకు వరం అన్నారు. నాడు ధర్మవరంలో కదం తొక్కిన విద్యార్థులకు అండదండగా ముఖ్యమంత్రి ఉన్నాడన్న సంకేత మిచ్చారు. కేజీ నుండి పీజీ సాయి వరకు ఉచిత విద్యను అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. జయహో జగన్ మావయ్య అంటూ నినాదాలు హోరెత్తించారు. స్థానిక ఆర్డిఓ కార్యాలయం నుండి విద్యార్థులు ర్యాలీ కాలేజీ సర్కిల్ నుండి రాఘవేంద్ర స్వామి కళ్యాణ మండపం వరకు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి విద్యారంగంలో అనేక మార్పులు తెచ్చారని, రాష్ట్ర వ్యాప్తంగా 73 వేల కోట్లు నిధులు ఖర్చు చేసిన ఘనత ఆయనకే దక్కిందని తెలిపాల్లరు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడి నుండి రాష్ట్రవ్యాప్తంగా జగనన్న విద్యా జీవన కింద 11,900 కోట్లు, వసతి దీవెన పథకం కింద 4,720 కోట్లు, నిధులు ఖర్చు చేయడం జరిగిందన్నారు. నాలుగేళ్లలో 1,26,000 మందికి సచివాలయాల ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామన్నారు. జగన్మోహన్ రెడ్డికి మళ్ళీ సీఎంగా చేసుకుంటే మరింత సాయం అందుతుందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వేముల జయరాంరెడ్డి, వైయస్సార్ విద్యార్థి విభాగ జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం, రాష్ట్ర సహాయ కార్యదర్శి వేముల అమర్నాథ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు అల్లాడి ప్రవీణ్ కుమార్, వైఎస్ఆర్సివి పట్టణ అధ్యక్షుడు నీలూరి ప్రకాష్, సచివాలయాల కన్వీనర్లు చందమూరి నారాయణ రెడ్డి, మాసవల్లి సాయికుమార్, చాంద్ బాషా, సానే నర్సింహారెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

అన్నా క్యాంటీన్‌కి సంవత్సరం..

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండలో సవితమ్మ ఆధ్వర్యంలో నడుస్తున్న ఎన్టీఆర్ అన్నకాంటీన్‌కి నేటితో సంవత్సరం పూర్తి అయింది. ఎంతో మంది పేదల ఆకలి తీరుస్తూ నియోజకవర్గం ప్రజలకు నేనున్నా అని భరోసా ఇస్తున్న సవితమ్మకి మరింత శక్తీ, ఆరోగ్యాన్ని దేవుడు ప్రసా దించాలని కోరుకొంటున్నారు. ఆమె పోస్టరు విడుదల చేశారు.

ఓటర్ల తుది జాబితాలో అనేక అవకతవకలు

తహసీల్దార్‌కు సీపీఐ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు ఫిర్యాదు

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ఓటర్ల తుది జాబితాలో అనేక అవకతవకలు నెలకొన్నాయని తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల సీపీఐ నాయకులు మండల కార్యదర్శి చల్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో తహసీల్దార్ సరస్వతికి వినతిపత్రం అందజేశారు. శ్రీనివాసులు మాట్లాడుతూ రాన్ను సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కొత్తగా ఫారం 6 ద్వారా ఓటు నమోదు చేసుకున్న వారి పేర్లు చాలా వరకు క్తొ జాబితాలో లేవన్నారు. అధికార పార్టీకి చెందిన చనిపోయిన వారి పేర్లు కూడా నమోదు చేయడంతో పాటు, ప్రతిపక్ష పార్టీలకు చెందిన బతికి ఉన్న వారి పేర్లు కూడా చాలా తీసివేసారని తెలిపారు. అంతేకాక అధికార పార్టీకి చెందిన వారివి పేర్లు రెండు, మూడు చోట్ల నమోదు చేశారని ఆరోపించారు. డోర్ నెంబర్లు ఆధారం గా సీరియల్‌గా కాకుండా ఓటర్లు జాబితాలో తమ పేరు ఎక్కడ ఉందో తెలియక తికమక పడాల్సిన పరిస్థితి ఉందన్నారు. నెలకొన్న తప్పులను సవరించి అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించాల్సిన అవసరం ఎం తైనా ఉందని లేనిపక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో త్వరలోనే పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు తిప్పయ్య, గుంజే పల్లి కిష్టయ్య, రాధాకృష్ణ, తుమ్మల చిన్నప్ప, అమర్నాథ్ చౌదరి, ఆది నారాయణ, లింగప్ప, టీడీపీ నాయకులు కొలసాని చంద్ర, స్టూడియో అశోక్ పాల్గొన్నారు.

కల్లూరులో మామిడి చెట్లకు నిప్పు..

- కాలిపోయిన 150 చెట్లు..

రూ.3 లక్షలకు పైగా నష్టం..

విశాలాంధ్ర-లేపాక్షి: మండలంలోని కల్లూరు గ్రామానికి చెందిన వ్యవసాయ రైతు నరసింహప్ప అనే రైతు పొలంలో ఆదివారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తులు మామిడి చెట్లుకు నిప్పు పెట్టారు. ఈ విషయం తెలుసుకున్న రైతు పొలం వద్దకు సోమవారం ఉదయం వెళ్లి కాలిపోయిన చెట్లును చూసి దిగాలు చెందాడు. తనకున్న 5 ఎకరాల పొలంలో ఉపాధి హామీ పథకం కింద మామిడి చెట్లు సాగు చేసుకున్నానని, పొలం చుట్టు దట్టమైన ముళ్లపొదలు కూడా వేసినట్లు ఆందోళన చెందారు. ఎవరో దట్టమైన కంచెకు నిప్పు అంటించడంతో 150కి పైగా మామిడి చెట్లు కాలిపోయాని పేర్కొన్నారు. చెట్లు అన్ని పువ్వు, పిందె దశలో ఉన్నాయని, కాత కాసే సమయంలో ఇలాంటి సంఘటన చోటుచేసుకుందని ఆవేదన చెందారు. అయితే చెట్లు ఈసారి మంచి కాయి దిగుబడి వచ్చేవని మూడు లక్షలు నష్టం వచ్చిందన్నారు. ఈ విషయంను పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తామని, ప్రభుత్వం తనకు సహాయం అందించాలని తెలిపారు.

విద్యుత్ కోతలపై రైతుల ఆందోళన

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువులో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద టీడీపీ, జనసేన పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. నాలుగు రోడ్ల కూడలి నుండి సబ్ స్టేషన్ వరకు టిడిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. అనంతరం అక్కడ ధర్నా నిర్వహించి మాట్లాడుతూ గతంలో రైతులకు 9 గంటల విద్యుత్తు సరఫరా చేసేవారని, ఇప్పుడు రెండు గంటల కోత విధించి విద్యుత్తును పగలు పూట ఇవ్వకుండా రాత్రి వేళలో ఇస్తున్నారు అన్నారు. వేసిన పంటలు ఎండిపోతున్నాయి అన్నారు. తక్షణమే పగటి పూట 9 గంటలు విద్యుత్తును సరఫరా చేయాలని కోరారు. అనంతరం విద్యుత్ ఏఈ వెంకటేష్ నాయక్ వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు, టిడిపి మండల కన్వీనర్ రామకృష్ణ, టిడిపి నాయకులు లక్ష్మీనారాయణ, చంద్రమోహన్, బండ్లపల్లి రాజు, రఘుపతి, రవీందర్ రెడ్డి, నాగేంద్ర, వెంకటరమణ అప్ప, రవి, సుబ్బరాయుడు, కిరణ్, వైవి మురళి, ఆదినారాయణ, రైతులు పాల్గొన్నారు.

వైయస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-పరిగి: ఐకెపి వెలుగు సిబ్బంది ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు మెగా చెక్కును మంత్రి, పెనుగొండ అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఉషశ్రీ చరణ్ అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కుల మతాలకు అతీతంగా, పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందజేస్తున్నారని , మరోమారు ఆయన్నే ముఖ్యమంత్రిగా ఎన్నుకొని మహిళా శక్తిని చాటి చెప్పాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో హిందూపురం పార్లమెంటరీ సమన్వయకర్త బోయ శాంతమ్మ పాల్గొన్నారు.

ఇంచార్జ్ ఎంపీడీవోగా సిద్ధారెడ్డి

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువు ఇంచార్జ్ ఎంపీడీవోగా వివి సిద్ధారెడ్డి, సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా ఇక్కడ పనిచేస్తున్న ఎంపీడీవో బారాన్ సాహెబ్ కర్నూలు జిల్లాకు బదిలీ అయ్యారు. ఇక్కడ ఈవో ఆర్‌డి ఉన్న ఆయనను ఎంపీడీవోగా ఉన్నతాధికారులు నియమించారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానన్నారు.

నేడు పెనుగొండకు భువనేశ్వరి రాక

విశాలాంధ్ర-పెనుకొండ: ఇటీవల పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుతో తల్లడిల్లి మృతి చెందిన వారి కుటుంబాల పరామర్శలో భాగంగా నారా భువనేశ్వరి బుధవారం సాయంత్రం 3 గంటలకు పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని దుర్గా పేటకు రానున్నట్లు సోమవారం టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సవితమ్మ తెలిపారు. స్థానిక దుర్గా పేటకు చెందిన టీడీపీ కార్యకర్త ఆర్‌రహీం చనిపోయారని, ఆయన కుటుంబ సభ్యులను భువనేశ్వరి ఓదారుస్తారని తెలి పారు.

చౌడేశ్వరి దేవికి వెండి కిరీటం అందజేత

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని శివానగర్‌కు చెందిన బాలికొండ సిల్క్స్ యజమాని కంథ్లపల్లి రామ్మోహన్ విజయలక్ష్మి దంపతులు నంద్యాల జిల్లా బనగానపల్లి మండలం నందవరంలోని చౌడేశ్వరి దేవి ఆలయానికి వెండి కిరీటం వితరణ చేశారు. దాతలు మాట్లాడుతూ 6,623 గ్రాముల వెండితో తయారుచేసిన ఒకటిన్నర అడుగుల ఎత్తు గల కిరీటాన్ని (విలువ 7 లక్షల పదివేలు) ఆలయ ఈవో రామానుజన్, తులసి రెడ్డిలకు అందజేసినట్లు చెప్పారు.

తల్లిదండ్రులు మందలించారని పదో తరగతి విద్యార్థి ఆత్మహత్య

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కొత్తపేటలో పదవ తరగతి చదువుతున్న సల్మాన్ (14) తల్లిదండ్రులు మందలించినందుకు ఆదివారం అర్ధరాత్రి సమయంలో ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. చప్పుడు వస్తోంది అని గమనించిన అన్న బాబా గది తలుపులు తెరిచి చూడగా సల్మాన్ ఉరికి వేలాడుతూ విగత జీవిగా కనిపించాడు. ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే విద్యార్థి మృతి చెందాడని తెలిపారు. టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

అప్పుల బాధతో చేనేత కార్మికుడు ఆత్మహత్య..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కేతిరెడ్డి కాలనీకి చెందిన చేనేత కార్మికుడు నీలూరి రామాంజనేయులు (50) అప్పుల బాధ తాళలేక రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రైల్వే హెడ్ కానిస్టేబుల్ ఎర్రస్వామి తెలిపిన వివరాలు.. రామాంజనేయులు రెండు కూలి మగ్గాలు ఏర్పాటు చేసుకొని కుటుంబాన్ని పోషించేవాడు. భార్య సరోజమ్మ, ముగ్గురు కుమారులు కిరణ్ కుమార్ పృథ్వీ కుమార్ భవాని ప్రసాదులు కూడా చేదోడు వాదోడుగా ఉండేవారు. వీరందరికీ వివాహాలు కూడా జరిపించారు. అయితే నేసిన చీరలకు గిట్టుబాటు ధర లభించలేకపోవడం, ముడి సరుకుల కోసం కుటుంబ అవసరాల కోసం దాదాపు మూడు లక్షల 50 వేలు అప్పు చేయడంతో తీవ్ర మనోవేదనకు గురై కేతిరెడ్డి కాలనీ సమీపంలో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. హెడ్ కానిస్టేబుల్ ఏది స్వామి సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నారు.

వృద్ధుడి అంత్యక్రియలకు సాయం..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఎర్రగుంట బ్రహ్మంగారి గుడి ఎదురుగా నివసిస్తున్న దాసరి గోపాల్ అనే వృద్ధుడు అకస్మాత్తుగా మృతి చెందాడు. ఇతనికి కొడుకులు లేరు కట్టుకున్న భార్య లేదు ఒంటరి జీవితంలోపై బతుకుతున్నాడు. అక్కడ ఓ మహిళ నిత్యం ఆ తాతకు అన్నం పెట్టేది. అంత్యక్రియలు జరపడానికి కూడా బంధువులు ఎవరు లేకపోవడంతో తారక్ చేయుత ట్రస్ట్‌ను సంప్రదించారు. తదుపరి తారక్ ట్రస్ట్ వారు దాత సంధర్ ఆహ్వానం కలియడంతో వారు అంత్యక్రియలకు కావలసిన డబ్బు సహాయం చేశారు. తదుపరి తారక్ చేయూత ట్రస్ట్ అధ్యక్షులు రామాంజి అంత్యక్రియలను తన ట్రస్ట్ సభ్యుల ద్వారా నిర్వహించారు. తదుపరి సంధ్య రాఘవాకు తారక్ చేయుట ట్రస్టుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

జగన్ సంస్కరణల్లో మహిళలకు పెద్దపీట

- ఆసరా చెక్కుల పంపిణీలో మంత్రి ఉషశ్రీ..

విశాలాంధ్ర-పెనుకొండ: మహిళా స్వయం శక్తిని పెంపొందించే దిశగా జగన్ సంస్కరణలు అమలు చేస్తున్నారని మంత్రి ఉషశ్రీ పేర్కొన్నారు. పెనుకొండ మండలం, నగర పంచాయతీ పరిధి లో ఉన్న మహిళ స్వయం శక్తి సంఘాలకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆసరా పథకం కింద నాలుగో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని విడుదల చేసిన సందర్భంగా సోమవారం పెనుకొండ మార్కెట్ యార్డ్‌లో మంత్రి ఉషశ్రీ మహిళలతో సమావేశం ఏర్పాటు చేశారు. మండల వ్యాప్తంగా ఉన్న 900 మహిళా సంఘాలకు మెగా చెక్కు రూ. 6,28,62, 050ను అందజేశారు. జగన్ చిత్రపటానికి పాలాభిషేకాన్ని చేశారు. ముఖ్య అతిథులుగా మంత్రితో పాటు హిందూపురం పార్లమెంట్ సమన్వయకర్త శాంతమ్మ ఎమ్మెల్సీ మంగమ్మ పాల్గొని ప్రసంగించారు. సంక్షేమ కార్యక్రమాలకు 124 సార్లు బటన్ నొక్కి అవినీతి లేకుండా నేరుగా ఖాతాల్లో డబ్బులు వేస్తున్నారని గుర్తు చేశారు. జగనన్నను మహిళలు గుర్తుపెట్టుకుని పెనుకొండ అసెంబ్లీ అభ్యర్థిగా ఉషశ్రీని హిందూ పురం పార్లమెంట్ అభ్యర్థిగా శాంతమ్మకు రెండు సార్లు ఫ్యాన్ గుర్తు మీద బటన్ నొక్కి ఆయన రుణం తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీరాములు, సుధాకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, వైస్ చైర్మన్ సునీల్, శ్యామ్ నాయక్, అగ్రిబోర్డ్ చైర్మన్ కొండల రాయుడు, ఎంపీటీసీలు, సర్పంచులు, వైసీపీ నాయకులు వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

అధికార పార్టీ నాయకుడు.. పేదల స్థలం కబ్జా

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండల కేంద్రంలోని నక్కలగుట్ట ఇందిరమ్మ ఆదర్శ కాలనీలో ఫ్లాట్ నెంబర్ 373 ను వైసీపీ నాయకుడు నరసింహమూర్తి కబ్జా చేస్తున్నాడని సిపిఐ మండల కార్యదర్శి బాలస్వామి ఆధ్వర్యంలో బాధితులు జానకమ్మ శంకరప్పలు సోమవారం తాసిల్దార్‌కు ఫిర్యాదు చేశారు. బాధితులు మాట్లాడుతూ 2010లో ఫ్లాట్ నెంబర్ 373ను అప్పట్లో ప్రభుత్వం తమ కుటుంబానికి కేటాయించిందని, అయితే వైసీపీకి చెందిన నరసింహమూర్తి కబ్జా చేసి మన్ను తోలించి అమ్మకానికి పెట్టాడని, ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో పో అని బెదిరిస్తున్నాడని విన్నవించారు. ఇప్పటికైనా న్యాయం చేయాలని బాధితురాలు భర్త శంకర ఆమె కుమారుడు తరుణ్ గోవిందు కోరారు.

నేడు ఉచిత గుండె వైద్య శిబిరం,,

విశాలాంధ్ర-పామిడి: స్థానిక అంబేద్కర్ భవనంలో మంగళవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి బిసిఆర్ దాస్, ఏపీ ఎరుకుల ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు సాకే గోవింద్ ఆధ్వర్యంలో మార్క్ సూపర్ స్పెషాలిటీ గుండె ఆసుపత్రి సహకారంతో ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. బ్లడ్,షుగర్, బిపి, ఐసిజీ, 2డి ఎకో పరీక్షలు చేయనున్నారు.

ఆటో బోల్తా.. వ్యక్తి మృతి- పలువురికి గాయాలు

విశాలాంధ్ర-నల్లమాడ: మండల సమీపంలోని నల్లమాడ, రెడ్డిపల్లి వెళ్లే రహదారిలో సోమవారం ఆటో బోల్తాపడి వ్యక్తి మృతి చెందారు. పలువురు గాయాలు పాలైనారు. పోలీసులు తెలిపిన వివరాలు.. ఓడిసి మండలం కొండకమార్ల గ్రామానికి చెందిన లక్షుమన్న(50) తమ కుమార్తెకు ఆరోగ్యం బాగలేక పోవడంతో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు తీసుకుని స్వగ్రామానికి మలకవేమల నుంచి ఆటోలో వస్తుండగా ఆర్‌డిటి కార్యాలయం సమీపంలో రోడ్డు ఇరువైపులా పడిఉన్న విద్యుత్ తీగలు ఆటో వెనుక చక్రానికి విద్యుత్ తీగ చుట్టుకోవడంతో ఆటో బోల్తా పడింది. దీంతో పీరిబాయి నారాయణమ్మ, గంగులమ్మలు తీవ్రంగా గాయపడి లక్షుమన్న మృతి చెందారు. క్షతగాత్రులను 108 వాహనంలో నల్లమాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహిం చారు. జార్కెండ్ రాష్ట్రం పూర్వీనంబంమండలం చాంద్ వాలా గ్రామానికి చెందీన బిస్రా విశ్వనాథ్ విద్యుత్ స్థంభం విరిగిపడి తలకు తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. ఎస్ఐ రమేష్ బాబు కేసు దర్యాప్తు చేపట్టారు. మృతిని భార్య,కుమార్తె, కుమారుడు ఉన్నారు.

బీజేపీ జాతీయ కౌన్సిల్ మెంబర్‌కు సన్మానం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బీజేపీ సీనియర్ నాయకుడు అంబటి సతీష్ కుమార్‌ను ఆ పార్టీ నాయకత్వం జాతీయ కౌన్సిల్ మెంబర్గా నియమించిన సందర్భంగా స్థానిక బిజెపి నాయకులు అంబటి సతీష్‌ను పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అంబటి సతీష్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు.కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు గొట్లురు చంద్ర, కన్వీనర్ అరవింద్ రెడ్డి, నాయకులు రాప్తాటి రాము ,దుస్సా కృష్ణ ,గుండా పుల్లయ్య, నారాయణస్వామి యాదవ్, నబి రసూల్, గంధమనేని నారాయణస్వామి, పండగ హరికృష్ణ, అంబటి బద్రీనాథ్, మైలవరం సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

బొలెరో వాహనం.. సిమెంటు లారీ ఢీ

ముగ్గురు దుర్మరణం

-శుభకార్యానికి వెళ్లి తిరిగెళ్తుండగా ప్రమాదం

మృతులు రొళ్ల మండలం దాసప్పనపాళ్యం వాసులు

మృతి చెందిన అమ్మాజమ్మ

మృతి చెందిన కాంతరాజు

విశాలాంధ్ర-అగళి : మండల పరిధిలోని ఇరిగేపల్లి గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై ఆదివారం మధ్యరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా 23 మందికి గాయాలైనట్లు డీఎస్పీ బాజీ జాన్ సైదా, మడకశిర సీఐ మనోహర్లు తెలిపారు. వివరాలకేళితే రోళ్ళ మండలం దాసప్పన పాళ్యం గ్రామానికి చెందిన కరీయన్న కుమారుడు మంజునాథ్ పెళ్లి కర్ణాటక రాష్ట్రం శిర నియోజకవర్గంలోని మరిడిగుడ్డలో ఆదివారం వివాహం జరగగా అదే రోజు వధువు స్వగ్రామమైన ఉచ్చుగీర్నహళ్ళి లో రాత్రి భోజనం ముగించుకుని తమ స్వగ్రామమైన దాసప్పపాళ్యం గ్రామానికి బొలెరో వాహనంలో వస్తుండగా ఇరిగేపల్లి జాతీయ రహదారిలో ఎదురుగా వస్తున్న సిమెంటు లారీని బొలెరో వాహనం బలంగా ఢీకొనడంతో కాంతరాజు(47), అమ్మాజమ్మ(35), గోవిందప్ప (67)లో అక్కడికక్కడే మృతి చెందారు. గాయపడిన వారిలో హిందూపురం ప్రభుత్వా సుపత్రిలో 9 మంది, ఏఆర్ హాస్పిటల్లో ఇద్దరు, బెంగళూరులో 3, తుమకూరులో 4, ఇంటి వద్ద ఐదుగురు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. బెంగళూరులో చికిత్స పొందుతున్న వీంక్యాతప్ప పరిస్థితి విషమంగా ఉంది. పెనుగొండ డీఎస్పీ బాజీ జాన్ సైదా, మడకశిర సిఐ మనోహర్, ఏఎస్ఐ బషీర్‌లు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మడకశిర ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి క్షతగాత్రులను మెరుగైన వైద్య చికిత్స కోసం బెంగ ళూరు, తుమకుకూర్ తదితర ప్రాంతాలకు తరలించారు. కాంత రాజుకు ఒక కుమార్తె, ఒక కుమారుడు కాగ చిన్న వయస్సులోనే తండ్రిని కోల్పోయారు. మృతురాలు అమ్మ జమ్మకు కూడా కుమార్తె కుమారుడు వున్నారు. ముగ్గురు మృత్యువాతపడడంతో ఆగ్రామం శోకసముద్రంలో మునిగి పోయింది. మృతురాలు అమ్మజమ్మ భర్త శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు పోలీ సులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్డీజీ 46:

ఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ

విశాలాంధ్ర -అగళి : ఇరిగేపల్లి గ్రామ సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాద సంఘటన స్థలాన్ని ఎస్‌పి మాధవరెడ్డి పరిశీలించారు. అనంతరంవిలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జాతీయ రహదారిలో ప్రమాదపు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేస్తామని అక్కడక్కడ రోడ్డు మధ్యలో దిమ్మెలను ఏర్పాటు చేసే విధంగా జాతీయ రహదారి అథారిటీ అధికారుల దృష్టికి తీసుకెళతామన్నారు. వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలను నడపాలన్నారు. అక్కడక్కడ కాషన్ బోర్డులను కూడా ఏర్పాటు చేయిస్తామన్నారు. రోడ్డు ప్రమాదం జరగడానికి గల కారణాలను డిఎస్పి బాజీ జాన్ సైదాను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం ఎస్పీ పి. బ్యాడిగెర బార్డర్ లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును పరిశీలించారు. డీఎస్పీ వెంట సిఐ మనోహర్, ఏఎస్‌ఐలు శ్రీరాములు బషీర్ జమేధర్ సూర్య ప్రకాష్ కానిస్టేబుల్ తదితరులు ఉన్నారు.

హక్కులను హరిస్తున్న పోలీస్ అధికారులు...

విశాలాంధ్ర-ధర్మవరం: శ్రీ సత్యసాయి జిల్లాలో కొందరు పోలీసు అధికారులు హక్కులను హరిస్తున్నారని, అధికార పార్టీకి కార్యకర్తల పనిచేయడం జరుగుతున్నదని తెలుపుతూ జిల్లా ఎస్పీకు మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ పుట్టపర్తిలో ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ స్థానిక వైఎస్ఆర్సిపి పార్టీ ఎమ్మెల్యేకు అనుకూలంగా వ్యవహరిస్తున్న పలువురు పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ధర్మవరంలో నేర చరిత్ర కలిగి ఉండి గతంలో త్రిపుల్ మర్డర్లో ఉన్న కేతిరెడ్డి అనుచరులు చేస్తున్న అక్రమ వ్యాపారాలకు డిఎస్పి, తదుపరి వన్ టౌన్ సిఐ రూరల్ సిఐలు ప్రత్యక్షంగా సహకరిస్తున్నారని వారు ఆరోపించారు. అధికార పార్టీ నాయకులు దౌర్జన్యాలు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. మీడియా ప్రతినిధులపై సోషల్ మీడియాపై కూడా పోలీసులు నోటీసులు ఇవ్వడం భావ ప్రకటన స్వేచ్ఛను హరించడమే అన్నారు. ప్రజలను రక్షించాల్సిన పోలీసులే ఈ విధంగా చేయడం సరి కాదని వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

పులివెందులలో రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని తొలగించకపోతే ఉద్యమిస్తాం..

విశాలాంధ్ర-పుట్టపర్తి: పులివెందులలో అంబేద్కర్ విగ్రహంపైన రాజశేఖర్ రెడ్డి నిర్మించిన విగ్రహాన్ని తొలగించకపోతే దళిత సంఘాలు ఉద్యమిస్తాయని దళితులు హెచ్చరించారు. సోమవారం దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమంలో జేసీకి వినతిపత్రం అందజేశారు. దళిత నాయకులు మాట్లాడుతూ కడప జిల్లా పులివెందుల పాత బస్టాండ్ దగ్గర ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న అంబేద్కర్ విగ్రహంపైన రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పర్మిషన్ ఇచ్చి అధికారులపైన విగ్రహాన్ని ఏర్పాటు చేసిన వైసీపీ నాయకులపై కేసు నమోదు చేయాల్సి డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిపైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, అంబేద్కర్‌ను అవమాన పరిచిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జై భీమ్ రావు భారత్ పార్టీ జిల్లా కోకన్వీనర్ ఊటుకూరు నాగరాజు, ఎమ్మెస్ ఆఫ్ జిల్లా అధ్యక్షులు హిందూపురం రవికుమార్, ఎమ్మార్పీఎస్ రమేష్, పార్టీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గణేష్ పాల్గొన్నారు.

వాసవి మహిళా జూనియర్ కాలేజీపై చర్యలు తీసుకోండి..

ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షుడు శివ

విశాలాంధ్ర-ధర్మవరం: స్థానిక వాసవి మహిళా జూనియర్ కాలేజీపై చర్యలు తీసుకోవాలని ఏవో అధికారికి సోమవారం ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షుడు శివ వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టాను సారంగా కాలేజీలు నడుపుతున్నారని శనివారం, ఆదివారం అనే సెలవులు కూడా పట్టించుకోకుండా అదనపు తరగతులు నిర్వహించడం దారుణమన్నారు. ర్యాంకుల కోసం విద్యార్థులను వేధించడం సరైన పద్ధతి కాదన్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని పలుమార్లు తాము సూచించిన కూడా పట్టించు కోవడం లేదని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ప్రదీప్, మహేష్, ప్రవీణ్, పవన్, రాజా పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, మంగళవారం 13, ఫిబ్రవరి 2024

అంతరాష్ట్ర పార్టీ గ్యాంగ్ పట్టివేత

- రూ.3.50 లక్షల నగదు, రెండు 12 చక్రాల లారీలు, 50 డీజిల్ క్యాన్లు స్వాధీనం

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: అంతర్రాష్ట్ర "పార్థి గ్యాంగ్‌ను పట్టుకుని రూ.3.50 లక్షల నగదు, రెండు 12 చక్రాల లారీలు, రెండు చేతి వంపులు, 100 మీటర్ల పైపు, 50 డీజల్ క్యాన్లు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ అనుబ్ రాజన్ పేర్కొన్నారు. స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ శివారు ప్రాంతాల్లోని పెట్రోలు బంకులే టార్గెట్ చేసుకొని ఈ ముఠా సభ్యులు వ్యూహాత్మకంగా పథకం ప్రకారం రాబరీలు, దొంగతనాలకు పాల్పడ్డారు. పట్టణాలు లేదా గ్రామీణ ప్రాంతాల శివారు ప్రాంతాలలో ఉన్న పెట్రోల్ బంకులను టార్గెట్ చేసుకుంటారు అన్నారు . వంద లేదా రెండు వందల మీటర్ల దూరంలో లారీలను ఉంచడం. ముఠా సభ్యులు అర్ధరాత్రి 12:30 గంటలు- 2 గంటల మధ్యలో పెట్రోలు బంకు వద్దకు చేరుకొని ఆ సిబ్బంది గాఢ నిద్రలో ఉంటే డీజిల్ దొంగతనాలకు ఒడిగడతారు అన్నారు. పెంట్రోలు బంకులో నేల కింద అమర్చిన డీజిల్ ట్యాంక్ లాక్ పగులగొట్టడం... వెంట తెచ్చుకున్న పైపును ఆ ట్యాంకులో వదలి చేతి పంపుల ద్వారా డీజిల్ లాగేసి క్యాన్లు నింపుకుంటారు. ఇలా... ఒక్కో బంకులో 2 వేల లు లీటర్ల వరకు సులువుగా తోడేసుకుని పరారీ అవ్వడం జరుగుతుందన్నారు. దొంగలించిన డీజిల్ ను తక్కువ ధరలకు హైవేల సమీపంలో లూజ్ విక్రయాలు సాగిస్తున్న వారికి మరియు సుదూర ప్రాంతాలకు వెళ్లే ఇతర రాష్ట్రాల లారీ డ్రైవర్లకు విక్రయిస్తారన్నారు. దొంగ డీజిల్ కొన్న యాడికి ప్రాంతానికి చెందిన రిసీవర్లను మొత్తం 8 మంది నిందితులను పోలీసులు పట్టుకున్నారు. అనంతరం ఆంధ్ర, మహరాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలలో పలు రాబరీలు, దొంగతనాలు చేసిన అంతర్రాష్ట్ర పార్థి గ్యాంగును చాకచక్యంగా పట్టుకున్న సిసిఎస్ సి.ఐ లు ఇస్మాయిల్, జనార్ధన్ ,సిబ్బంది రంజిత్, బాలకృష్ణ, దాస్, ఆసిఫ్, యాసర్, మనోహర్‌ల బృందాన్ని ఎస్పీ అభినందించారు.

వేతనాల కోసం పారిశుధ్య కార్మికుల నిరసన

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు: వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని కొండకమర్లకు చెందిన స్వచ్ఛభారత్ పారిశుద్య కార్మికులు సోమవారం తహసిల్దార్ కార్యాలయం ముందు సిఐటీయు కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సిఐటీయు కార్మిక సంఘం నాయకులు శ్రీరాములు మాట్లాడుతూ పారిశుద్య కార్మికులకు ఏడాదిగా జీతాలు అందలేదన్నారు. దీంతో పారిశుద్య కార్మికులకు కుటుంబ పోషణ సైతం భారంగా మారిందన్నారు. చాలీచాలని వేత నాలు అవి కూడా ఏడాదిగా రాకపోతే కార్మికులు తమ పిల్లల్ని ఎలా పోషించుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే పారిశుద్య కార్మికుల వేతనాల కోసం పలుమార్లు ఆందోళనలు, నిరసనలు చేపట్టామని, కాని అధికారులు ఇచ్చిన హామీలు మాత్రం ఇంతవరకు నెరవేరలేదని ఆయన వాపోయారు. ఎంపీడీఓ వరలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. వారంలో పారిశుద్య కార్మికులకు జీతాలు అందే లాగా చర్యలు తీసుకొంటామని ఎంపీడీఓ హామీ ఇచ్చారు. పారిశుద్య కార్మికులు రామప్ప, అంజనప్ప, లక్ష్మీ నారాయణ, రమాదేవి, రత్నమ్మ, గంగులమ్మ, రమేష్ పాల్గొన్నారు.

ఘనంగా పీసీసీ సభ్యుడు రఘువీరరెడ్డి జన్మదిన వేడుకలు...

విశాలాంధ్ర-అగళి: సిడబ్ల్యుసి సభ్యులు మాజీ మంత్రి ఎన్ రఘువీర్ రెడ్డి 67వ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. కేక్‌కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. మండల పార్టీ కన్వీనర్ లోకేష్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాజన్న మాట్లాడుతూ రఘువీరారెడ్డి నేతృత్వంలో మడకశిర అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. మళ్ళీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మడకశిర మరింత అభివృద్ధి చెందడానికి అవకాశం వుంటుందన్నారు.ఇలాంటి జన్మదిన వేడుకలు వంద సంవత్సరాలు జరుపుకోవడానికి ఆదేవుడు రఘు వీరారెడ్డికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారు.

జేఎన్టీయూలో భవనాలు పరిశీలించిన జేసీ

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: సాధారణ ఎన్నికలు దృష్ట్యా అనంతపురం జేఎన్టీయూలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూమ్ లు, కౌంటింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు త్వరగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాధారణ ఎన్నికలు దృష్ట్యా అనంతపురం నగరంలోని జేఎన్టీయూలో భవనాలను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. జేఎన్టీయూలోని ప్రధాన భవనం, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ భవనం, అడ్మినిస్ట్రేషన్ భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయానికి ఆయా భవనాల్లో కుర్చీలు, బ్యారికేడ్లు, తదితర అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్అండ్‌బి ఎస్ఈ ఓబులరెడ్డి, తహసిల్దార్ శివరామిరెడ్డి, ఈఆర్‌ఓ శిరీష, ఉరవకొండ తహసీల్దార్ పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ వర్గాలకు న్యాయం చేసే పార్టీలకే మద్దతు

విశాలాంధ్ర -బత్తలపల్లి: సార్వత్రిక ఎన్నికలలో మాకు న్యాయం చేసే వారికే మద్దతు ఇస్తామని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జేఏసీ ధర్మవరం అసెంబ్లీ కన్వీనర్ మహమ్మద్ సలీం పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా విద్యా ఉద్యోగ రంగాలలో వెనుకబడిన వర్గాలకు భరోసా ఇస్తే ఖచ్చితంగా ఆ పార్టీకే మా మద్దతు తెలుపుతామన్నారు. మా కులాలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకొని అధికారం చేపట్టి మా పైనే దాడులు చేస్తున్నారన్నారు. అయితే ఇక నుంచి క్షేత్రస్థాయిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను చైతన్య పరుస్తామన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి గంగులకుంట కేశవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేతుల మీదుగా చలివేంద్రం ఏర్పాటు చేశారు. ప్రభుత్వ హాస్పిటల్‌క మూడు జిల్లాల ప్రజలు, తాడిపత్రి నియోజకవర్గ ప్రజలు నిత్యం ఆస్పత్రికి వైద్యం కోసం వచ్చి వెళుతూ ఉంటారు. వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అనంతరం మజ్జిగ పంపిణీ చేశారు.వైసిపి నాయకులు సుంకలమ్మ పాలెం హరినాథ్‌రెడ్డి, సజ్జలదిన్నె రాజు తదితరులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి..

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని మందలహళ్లి సోమవారం నూతన భవనంలో కెనరా బ్యాంక్‌ను (మందలహళ్లి కెనరా బ్యాంక్ మేనేజర్ మణికుమార్ రెడ్డి అధ్యక్షతనతో కార్యాలయం ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా కెనరా బ్యాంక్ డిఎం రాంప్రసాద్ రెడ్డి, ఎల్ డి ఎం రమణ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ షబ్బీర్, శ్రీధర్ మూర్తి , మల్లేష్‌లు మేనేజర్ మణికుమార్ సేవలను కొనియాడారు. 30 కోట్లు లావాదేలు నిర్వహిస్తున్న మందలహళ్లి శాఖను 60 కోట్ల రూపాయలకు బ్యాంకు లావేదేవీలు పెరిగాయని అన్నారు.

సొంత నిధులతో గుడి కట్టించండి

విశాలాంధ్ర-ఆత్మకూరు: మండలంలోని వడ్డిపల్లి గ్రామంలో సొంత నిధులతో 10సెంట్ల స్థలం కొని గుడి కట్టించాలని టీడీపీ కన్వీనర్ ముట్టాల శ్రీనివాసులు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిని కోరారు. సోమవారం వడ్డివల్లి గ్రామంలో శ్రీకృష్ణ దేవాలయానికి భూమి చేయడంపై ఆత్మకూరు టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వడ్డిపల్లి గ్రామంలో రక్షిత త్రాగునీటి కోసం ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను అధికారం బలంతో ఎమ్మెల్యే ధ్వంసం చేయించాడన్నారు. నియోజకవర్గ ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించలేని ఎమ్మెల్యే ఆ గ్రామ ప్రజల్లో, సొంత పార్టీ కార్యకర్తల్లో తీవ్ర వ్యతిరేకత రావడంతోనే గుడి కడుతున్నట్లు భూమిపూజ పేరుతో కొత్త డ్రామా ఆడుతున్నారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో ఓటమి భయంతోనే గ్రామాలలో కులాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ పబ్బం గడపాలని చూస్తున్నారన్నారు. టీడీపీ హయాంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలలో పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రజలకు రక్షిత మంచినీటి సౌకర్యం కల్పించాలని సొంత ఖర్చులతో కొంతమంది దాతలలో వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేసిన ఘనత దక్కుతుందన్నారు.

కుష్టు వ్యాధిపై అవగాహన..

విశాలాంధ్ర-కూడేరు: మండలంలోని లెప్రసీ కాలనీలో సోమవారం కుష్టి వ్యాధిపై అవగాహన కార్యక్రమం వ్యాధిగ్రస్తులకు వివరించారు. జిల్లా అదనపు వైద్యఆరోగ్య శాఖదికారి డాక్టర్ అనుపమ జేమ్స్ వారి ఆధ్వర్యంలో అంగవైకల్యం ఏర్పడిన బాధ్యులకు వైద్య ఆరోగ్య శిబిరం కేంద్రం ఏర్పాటు చేసి ట్రీట్మెంట్ ఇచ్చారు. అంగవైకల్యం తో ఉన్నవారికి చెప్పులు ఉచితంగా అందజేశారు.

పాఠశాలకు జిరాక్స్ ప్రింటర్ వితరణ

విశాలాంధ్ర-ఎన్ పి కుంట: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలకు సోమవారం నంబుల పూలకుంట వాస్తవ్యులు, రిటైర్డ్ విజయా బ్యాంక్ ఉద్యోగి సీఎం గంగిరెడ్డి జిరాక్స్ ప్రింటర్ మిషన్ అందజేశారని ఉన్నత పాఠశాల శిరీష పేర్కొన్నారు. స్థానిక నివాసి అయిన సీఎం గంగిరెడ్డి పాఠశాలకు తన వంతు సహాయం అందించడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులు కృతజ్ఞత తెలిపారు.

ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి అభినందన

విశాలాంధ్ర- రాప్తాడు: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శిగా 10వ సారి ఎన్నికైన రాప్తాడు జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం బి.నంసింహులును పాఠశాల సిబ్బంది సోమవారం ఘనంగా సన్మానించారు. విజయవాడలో జరిగిన ఏపీటీఎఫ్ రాష్ట్ర సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నిక కావడం అభినందనీయమని పలువురు వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో ఎస్టీయూ నాయకుడు గౌడ్ , ఉపాధ్యాయులు కేశవయ్య, లక్ష్మన్న, గోపాలరెడ్డి పాల్గొన్నారు.

ఓబుళ దేవరచెరువు తహశీల్దారుగా ఖాజాబీ

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు: మండల నూతన తహశీల్దారుగా ఖాజాబీ సోమవారం బాధ్యతలు చేపట్టారు. అన్నమయ్య జిల్లా గుర్రం కొండ నుంచి ఆమె బదిలీపై వచ్చారు.

ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా

విశాలాంధ్ర-శింగనమల: ఆనందరావుపేట గ్రామ ప్రజలకు నీటి కొరత అధికంగా ఉన్న విషయాన్ని తెలుసుకొని ట్యాంకర్ ద్వారా మంచి నీటిని సరఫరా చేస్తూ తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు మానవత్వం చాటుకున్నారు. గ్రామంలో తాగు నీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే అక్కడి గ్రామ ప్రజలు దండు శ్రీనివాసులుని ఆశ్రయించగా ఆయన స్పందించారు.

టీడీపీ నేతకు నివాళులు..

విశాలాంధ్ర- పుట్లూరు: పుట్లూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు వడ్డే సుబ్బరాయుడు మరణించడంతో అక్కడికి వెళ్లి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు శింగనమల నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి బండారు శ్రావణి శ్రీ. సుబ్బరాయుడు మృతి తీరని లోటని తెలియజేశారు.

తహసీల్దార్‌ను కలిసిన ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ..

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండలంలో నూతన ఎస్సై, శ్రీనివాసులు తహసీల్దార్ రామాంజి నమ్మలు బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసింది. సోమవారం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రమేష్ వారిని మర్యాద పూర్వకంగా కలిసి మండలం లో దళితులు భూమి సమస్యలు దళితులపై దాడులు జరగకుండా చేయాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు బి. రమేష్ అర్జీ ద్వారా విన్నవించు కొన్నారు, అనంతరం ఎస్సైని తాసిల్దార్ ను శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బందూర్ శివరాం, రవి, ఉమేష్ శ్రీధరగట్టు వన్నూరుప్ప, రాముడు, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

నిజం గెలవాలి పర్యటన విజయవంతం చేయండి ...

విశాలాంధ్ర-పెనుకొండ: తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బికె. పార్థసారథి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నాయకులతో సమావేశం నిర్వహించిమన జాతీయ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును జీర్ణించుకోలేక చనిపోయిన పెనుకొండ దర్గాపేటకు చెందిన రహీమ్ కుటుంబాన్ని పరామర్శించడానికి 14-02-2024 వ తేదీన సాయంత్రం 4గంటలకు విచ్చేయుచున్న నారా భువనేశ్వరమ్మ నిజం గెలవాలి కార్యక్రమంలో బాగంగా నియోజకవర్గానికి విచేయుచున్న సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

పోలింగ్ బూత్‌ల తనిఖీ ..

విశాలాంధ్ర- పుట్లూరు: మండల పరిధిలోని బాలాపురం-1, మరియు గరుగుచింతలపల్లి-2 పోలింగ్ కేంద్రమును తహశీల్దార్ మల్లికార్జున స్వామి, ఎంపీడీవో దస్తగిరి తనిఖీ చేయడం జరిగినది. అనంతరం ఓటర్లకు ఈవీఎంల పై ఓటింగ్ అవగాహన కల్పించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఓటును సద్వినియోగం చేసుకోవాలని తదితర అంశాలపై ఓటర్లకు అవగాహన కల్పించారు.

వైకాపా మరో ఛాన్స్ అంటూ వస్తోంది తస్మాత్ జాగ్రత్త..

విశాలాంధ్ర-కదిరి: ఒక్క ఛాన్స్ అంటూ వచ్చిన వైకాపా మరో ఛాన్స్ అంటూ మళ్ళీ మన ముందుకు వస్తున్నదని,వారి మాయ మాటలతో జాగ్రత్తగా ఉండాలని టీడీపీ ఇన్‌చార్జి కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. సోమవారం పట్టణ పరిధిలో 34వ వార్డు (వీవర్స్ కాలనీ)లో 50 కుటుంబాలు వైసిపిని టీడీపీ అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో చేరారు. పార్టీలో చేరిన వారు నాగే నర్సింహులు, వల్లేపు వెంకటరమణ, వెంకటేష్, దేరెంగుల వెంకటేష్, ఆదినారా యణ, సురేష్, గంగన్న, గంగులప్ప, మోపురి రమణ, రామకృష్ణ, కోగురు రమణ, గొందిపల్లి జయరాం, బడిశెట్టి రామకృష్ణ ఉన్నారు.

ఆంజనేయస్వామి ఆలయంలో ధ్వజస్థంభం గోపురం ప్రతిష్టాపన

విశాలాంధ్ర-రొళ్ల: బంద్రేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన బయలు ఆంజనేయస్వామి దేవాలయంలో సోమవారం శిఖర కలశ ధ్వజస్థంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆంజనేయ స్వామి వారికి ఉదయాన్నే అర్చకులు సుప్రభాతసేవ. కుంకుమార్చనపంచామృతాభిషేకం నవగ్రరాదన.కలశస్థాపన సూర్య రాధన. మహాగణపతి హెూమం. బలిహరణ.శ్రీ రామ తారక హెుమం యోగేశ్వరాధన వంటి ప్రతేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కలశ ప్రతిష్టాపన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ మంత్రి ఎచ్.బి నరసేగౌడ్, మాజీ ఎమ్మెల్యే ఈరన్న, ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో పల్లెకు పోదాం

విశాలాంధ్ర-యాడికి: బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సంధిరెడ్డి శ్రీనివాసులు ఆదేశాలతో బీజేపీ మండల అధ్యక్షుడు చింత చౌదయ్య ఆధ్వర్యంలో పల్లెకు పోదాం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ ప్రతాపరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి కొకన్వీనర్ గంగాధర్ తాడిపత్రి టౌన్ జనరల్ సెక్రెటరీ భీమ లింగేశ్వర్ రెడ్డి జిల్లా విస్తారక్ విజయభాస్కర్ పాల్గొన్నారు. చందన, లక్ష్మం పల్లి, కేశవ రాయుని పేట, ఉప్పలపాడు గ్రామంలో పర్యటించి ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన పథకాల గురించి, అయోధ్య రామాలయం పూర్తి చేసిన సందర్భాల గురించి ప్రజలకు తెలియజేసి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. రైతులకు నరేంద్ర మోడీ ఇస్తున్న ఎరువు బస్తాల సబ్సిడీ, ప్రతి రైతుకి అకౌంట్లో 6000 రూపాయలు చొప్పున జమ చేస్తున్నారని, అలాగే ప్రతి రేషన్ కార్డుకి ఉచిత రేషన్ బియ్యం అందజేస్తున్నారని ప్రజలకు తెలియజేశారు. యాడికి మండల బీజేపీ మండల సభ్యులు మండల అధ్యక్షుడు చింత చౌదయ్య జిల్లా కార్యదర్శి పండు లక్ష్మీదేవి చేనేత అధ్యక్షుడు సుధాకర్ ఉపాధ్యక్షుడు రాజశేఖర్ రఘువీరాచారి జయరాం పాల్గొన్నారు.

18వ సోమవారం అన్నదానం

విశాలాంధ్ర- పుట్లూరు: మండల కేంద్రంలోని శ్రీ పోతులూరి వీంబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో 18వ సోమవారం దాతల సహకారంతో అన్నదానం కార్యక్రమం చేయడం జరిగినదని భారతీయ జనతా పార్టీ శింగనమల నియోజకవర్గం కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి తెలియజేశారు.గుడిని అభివృద్ధి చేయడానికి అన్న ప్రసాద కార్యక్రమం ప్రతి సోమవారం జరపాలని నిర్ణయించుకున్నామని అందులో భాగంగా సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించా మన్నారు. కార్యక్రమంలో దాతలు టంగుటూరి కృష్ణమోహన్, గంగాధర్, రామాంజనేయ రెడ్డి, రామచంద్ర రెడ్డి,రమేష్ శెట్టి, ఓబులేసు భక్తులు పాల్గొన్నారు.

నగరపాలక రోడ్డుకి ఇచ్చిన భూమిలో ఐరన్ పోల్స్,,, .. అధికార పార్టీ అండతో...

విశాలాంధ్ర అనంతపురం అర్బన్ : స్థానిక వేణుగోపాల్ నగర్లో మాకు పెద్దలనుంచి వచ్చిన భూమి ఒకఎకరా 36 సెంట్ల భూమి ప్రభుత్వం వారు ప్రజా వినియోగం కోసం 50 సెట్ల భూమిని రోడ్డు వేయడానికి 1985లో రాయపాటి నాగలింగప్ప మున్సిపాలిటీకి ఇచ్చారని శర్వన్ దత్త విలేఖరుల సమావేశంలో తెలిపారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేఖరుల సమావేశం నిర్వహించారు..ఈ మేరకు శర్వన్ దత్త మాట్లాడుతూ ఇంతవరకు మున్సిపాలిటీ కార్యాలయం నుంచి నష్టపరిహారం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు.నాగలింగప్ప భార్య రాయపాటి రంగనాయకమ్మ అనంతపురం మున్సిపాలిటీ వారికి అనేకమార్లు అర్జీలు ఇచ్చిన ఫలితం లేదన్నారు.అందుకోసం హైకోర్టులో 2005లో వాజ్యం వేశాక మున్సిపాలిటీ వారికి హైకోర్టు నష్టపరిహారం చెల్లించమని చెప్పి ఆర్డర్ ఇచ్చినా మాకు నష్ట పరిహారం చెల్లించలేదని మండిపడ్డారు.ఇది ఇలా జరుగుతుండగా కే రామచంద్ర అనే వ్యక్తి 1999 సంవత్సరాలలో నకిలీ పత్రాలు సృష్టించి మా భూమిని ఆక్రమించారు.దీని గురించి మేము ఆర్డీవో కోర్టులో కేసు వేయడం వల్ల ఆర్డిఓ కోర్టులో కేరామచంద్ర పాస్ బుక్లు క్యాన్సిల్ చేశారు. 2007లో అతనికి మేము కేవలం 18 సెంట్లు ఇవ్వడానికి మాత్రమే ఒప్పుకొని రాజీ చేసుకున్నాము. కానీ అతను కోర్ట్ ఆర్డర్స్ ని ఉల్లంఘించి 28 సెంట్లు అమ్ముకుని,ప్రజా వినియోగం కోసం రోడ్డుకి ఇచ్చిన 50 సెంట్లు భూమిని కూడా నాకే వస్తుందని ఆశతో 2011 హైకోర్టులో కేసు వేశారు. మునిసిపాలిటీ వాళ్లు నష్ట పరిహారం చెల్లించడానికి రికార్డులు పరిశీలించాక ఈ భూమి అతనిది కాదు అని కే రామచంద్ర హైకోర్టులో వేసిన కేసును హైకోర్టు అసలైన ఓనర్లకు నష్ట పరిహారం చెల్లించమని మున్సిపాలిటీ వారికి ఆదేశాలు ఇచ్చారు.

నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ కండక్టర్

విశాలాంధ్ర-కదిరి: కదిరి ఆర్టీసీ డిపోలో కండక్టర్ గా పని చేస్తున్న ఎస్ఎస్ రాములు విధి నిర్వహణలో నిజాయితీ చాటారు. ఆదివారం బెంగుళూరు నుండి కదిరికి ప్రయాణం చేస్తున్న ఒక రైతు దాదాపు రూ.20 వేల విలువగల మొబైల్ ఫోన్ కంగారులో మరిచి వెళ్లిపోయారు కండక్టర్ రాములు మొబైల్ ఫోన్ గుర్తించి అందులోని కొన్ని నెంబర్లకు ఫోన్ చేసి వివరాలు తెల్సుకొని వారికి మొబైల్ డిపో వద్ద అందజేశారు. పలువురు ప్రయాణికులు అధికారులు కండక్టర్ రాములు నిజాయితీని మెచ్చుకొన్నారు.

జనాసేన కార్యకర్త మృతి..

విశాలాంధ్ర-బొమ్మనహల్: బొల్లనగుడ్డం గ్రామానికి చెందిన జనాసేన కార్యకర్త పార్థప్ప(32) సోమవారం ఉదయం గుండె పోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. జనాసేన రాయదుర్గం నియోజకవర్గం ఇన్చార్జి మంజునాథ్ గౌడ్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు.

దగ్గుపాటి శ్రీరామ్ కాకతీయ సేవా సమితి అధ్యక్షుడు కాదు

విశాలాంధ్ర-ఉరవకొండ: బీజేపీలో చేరిన ఉరవకొండ కి చెందిన దగ్గుపాటి శ్రీరామ్ కాకతీయ సేవా సమితి ఉరవకొండ నియోజకవర్గం అధ్యక్షుడు కాదని ఉరవకొండ నియోజకవర్గ కాకతీయ సేవా సమితి అధ్యక్షుడు మాలపాటి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ శ్రీరామ్ వ్యక్తిగతంగా బిజెపిలో చేరువచ్చని కానీ కాకతీయ సేవా సమితి అధ్యక్షుడు అని చెప్పుకోవడం సరికాదన్నారు.

ప్రధాని మోడీకి ధన్యవాదాలు ..

విశాలాంధ్ర-లేపాక్షి: సాంస్కృతిక ప్రతీక అయోధ్యలో రామమందిరం నిర్మాణం జరిగి బాల రాముని ప్రాణ ప్రతిష్టకు కృషి చేసిన ప్రధాని నరేంద్ర మోడీకి లేపాక్షి మండలం బిసలమనేపల్లి పంచాయతి 9వ వార్డు మెంబర్ శంకర్ ప్రజాప్రతినిదుల చేత ధన్యవాద తీర్మానం చేసి ప్రధాని కార్యాలయానికి పంపడం పంపారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీటీసీ ప్రభావతి కరణం నాగేష్ బాబు బిజెపి మండల అధ్యక్షులు నరసింహ మూర్తి రూరల్ అధ్యక్షుడు చక్రపాణి రెడ్డి పాల్గొన్నారు.

మినిమల్లీ ఇన్వేసివ్ స్పైన్ సర్జరీపై సదస్సు

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: అనంతపురం సూపర్ స్పెషా లిటీ ఆసుపత్రిలోని సెమినార్ హాల్లో న్యూరోసర్జరీ సూపర్ స్పెషా లిటీ హాస్పిటల్ అనంతపురం, ఆర్థోపెడిక్స్ డిపార్ట్మెంట్, ప్రభుత్వ సర్వజన వైద్యశాల అనంతపురం, ఎస్టర్ సీఎం ఐ హాస్పి టల్ బెంగుళూరు సహకారంతో మినిమల్లీ ఇన్వాసివ్ స్పైన్ సర్జరీపై నిరంతర వైద్య విద్య సదస్సు నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు కర్ణాటక నుంచి 150 మంది డాక్టర్లు హాజరయ్యారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ, డాక్టర్ జి.భాస్కర్ మాట్లాడుతూ, చాలా మంది సీనియర్ స్పైన్ సర్జన్లు ఎంఐఎస్ సర్జరీలలో తాజా అప్‌డేట్‌లపై ప్రతినిధులతో సంభాషించి వారి అభిప్రాయాలను పంచుకున్నారు. కోర్సు సమయంలో ఏకకాల కేసు చర్చలతో బోధనా షెడ్యూల్లో భాగంగా వివిధ ఎంఐఎస్ శస్త్రచికిత్సలు జరిగాయి. ముఖ్య అతిధులుగా అనంత ఎమ్మెల్యే శ్రీ అనంత వెంకటరాంరెడ్డి కర్నూల్ సీనియర్ న్యూరో సర్జన్ డబ్ల్యు సీతారాం, హాజరయ్యారు. ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్. మాణిక్యరావు మాట్లాడుతూ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తున్న న్యూరోసర్జరీ విభాగము, ఆర్థోపెడిక్స్ డిపార్ట్మెంట్ నుంచి ఇలాంటి సదస్సులు నిర్వహించడం గొప్ప ప్రయత్నమని, ఇంత మంచి కాన్ఫరెన్సు విజయవంతంగా నిర్వహించినందుకు వైద్యుల బృందాన్ని అభినందించారు. మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కెయస్ యస్ వెంకటేశ్వరరావు సదస్సు నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు

ఎస్టియు జిల్లా అధ్యక్షుడికి సన్మానం

విశాలాంధ్ర-ఎన్ పి కుంట: స్థానిక మండల వనరుల కేంద్రం నందు సోమవారం ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడిగా గజ్జల హరి ప్రసాద్‌రెడ్డి, గౌరవాధ్యక్షుడిగా రామాంజనేయులు యాదవ్, అసోసియేట్ అధ్యక్షుడిగా జవహర్, కార్యదర్శిగా వెంకటేశ్వర్లు అదనపు కార్యదర్శిగా వెంకటరమణా నాయక్ ఎన్నికైన సందర్భం గా మండల ఉపాధ్యాయులు వారిని ఘనంగా సన్మానించారు. మండల విద్యాశాఖాధికారులు గోపాల్‌నాయక్, సుబ్బిరెడ్డి మాట్లా డుతూ ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరా డుతూ అనేక ఉద్యమాలు చేస్తూ ఉపాధ్యాయ పక్షపాతి సంఘంగా నిలిచిందన్నారు. మిస్‌యు జిల్లా పదవులు పొందిన రామాంజులు యాదవ్, జవహర్, వెంకటేశ్వర్లు, వెంకట రమణ నాయక్‌లను అభినందించారు. జిల్లా అధ్యక్షుడు హరి ప్రసాద్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్‌ని రద్దు చేయాలని, పీఆర్సీ డీఏ బకా యిలను, పీఎఫ్ ఎపిజిఎల్ఐ లోన్లు వెంటనే చెల్లించాలని కోరారు.

పోలీస్ స్పందనకు 140 పిటీషన్లు

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ అన్బురాజన్ సోమవారం నిర్వహించిన " స్పందన " కార్యక్రమానికి, గ్రామ సచివాలయాల ద్వారా(జూమ్ ద్వారా) 140 పిటీషన్లు స్వీకరించారు. ప్రతీ పిటీషనర్‌తో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా పోలీసు అధికారులతో మాట్లాడి పిటీషన్లకు పరిష్కారం చూపాలని ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు.